

దరఖాస్తుల స్వీకరణ

కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ప్రజాశక్తి - ఏలూరు

సమాచార హక్కు చట్టం జిల్లా స్థాయి సమన్వయ కమిటీలో సభ్యులుగా ఇద్దరు కార్యకర్తల నియామకానికి దరఖాస్తులు కోరుతున్నట్లు కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార హక్కు చట్టం నియమం, నిబంధనలు పూర్తిగా తెలిసి సమాచారహక్కు చట్టంపై అవగాహన, ఆసక్తి కలిగిన వ్యక్తులు జిల్లా స్థాయి సమన్వయ కమిటీలో సంవత్సర కాలంపాటు సభ్యులుగా ఉండేందుకు తమ దరఖాస్తులను ప్రభుత్వ పనిదినాల్లో ఈ నెల 29వ తేదీలోగా జిల్లా కలెక్టరేట్‌లోని మెజిస్టీరియల్ సెక్షన్ అందేలా దరఖాస్తులు పంపాలన్నారు. సదరు నిర్ణీత దరఖాస్తు కోసం, ఇతర సమాచారం https://eluru.ap.gov.in/rti వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని, లేదా జిల్లా కలెక్టరేట్‌లోని మెజిస్టీరియల్ సెక్షన్ సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.



దాళ్వాకు ఢోకా లేనట్టేనా..!

సాగునీటికి ఇబ్బంది లేదంటున్న ఇరిగేషన్ అధికారులు

గోదావరి నీటిలభ్యత 65 టిఎంసిలు ఉన్నట్లు అంచనా

సీలేరు నుంచి మరో 23 టిఎంసిల వరకూ లెక్క

ఉమ్మడి పశ్చిమలో 4.60 లక్షల ఎకరాల్లో దాళ్వా సాగు

తమ్మిలేరు, కొవ్వాడ, ఎర్రకాలువ జలాశయాల్లోనూ పుష్కలంగా నీళ్లు

వచ్చేవారంలో జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

దాళ్వా సాగుకు సంబంధించిన నీటి సరఫరాపై ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వలేదు. దాళ్వా సాగునీటిపై నిర్ణయం తీసుకునే జిల్లా సాగునీటి సలహామండలి సమావేశం ఇప్పటికీ ఏర్పాటు చేయకపోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. దాళ్వాకు పూర్తిస్థాయిలో సాగునీరు అందుతుందా, లేదా అనే గుబులు రైతులను వెంటాడుతోంది. ఇప్పటి వరకూ దాళ్వాసాగుకు సాగునీటి సరఫరాపై అధికారికంగా ఎటువంటి ప్రకటనా రాలేదు. మరో వారం, పది రోజుల్లో దాళ్వా నారుమడులు వేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. దాళ్వా సాగుకు నీటిసరఫరాపై స్పష్టత ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. ఇరిగేషన్ అధికారులు మాత్రం ఈ ఏడాది దాళ్వాకు సాగునీటి సమస్య ఉండదని చెబుతున్న పరిస్థితి ఉంది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో దాళ్వాకు 4.60 లక్షల ఎకరాలు, తూర్పుగోదావరి జిల్లాలో 4.36 లక్షల ఎకరాలకు గోదావరి నుంచే సాగునీటి సరఫరా సాగుతోంది. మొత్తం రెండు జిల్లాల ఆయకట్టుకు, తాగునీటికి 91.350 టిఎంసిల నీరు అవసరం. ఈ ఏడాది వర్షాలు పుష్కలంగా కురిశాయి. దీంతో గోదావరిలో నీటిలభ్యత 68 టిఎంసిల వరకూ ఉంటుందని అధికారులు అంచనాలు రూపొందించినట్లు తెలుస్తోంది. సీలేరు ద్వారా మరో 22.95 టిఎంసిలు నీరు వచ్చే అవకాశం ఉందని, దాళ్వాలో సాగునీటికి ఎటువంటి ఇబ్బందీ ఉండదనే లెక్కలు చెబుతున్నారు. పోలవరం స్పిల్‌వే వద్ద నీటిమట్టం 26.860 మీటర్ల వరకూ ఉంది. ప్రస్తుతం అధికారుల అంచనాల ప్రకారం దాళ్వాకు పూర్తిస్థాయిలో సాగునీరు అందే అవకాశం కన్పిస్తోంది. జిల్లా సాగునీటి సలహామండలి సమావేశంలో ఈ విషయం వెల్లడించిన తర్వాతే అధికారికంగా ధ్రువీకరిస్తారు. కొన్నేళ్లుగా రబీలో రైతులు సాగునీటి కోసం ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. వంతుల వారీ విధానంతో రాత్రీ, పగలు పొలాల వద్ద పడిగాపులు పడాల్సిన పరిస్థితి ఉంది. శివారు పొలాలకు సక్రమంగా నీరందని పరిస్థితి కొనసాగుతోంది. దీంతో రైతులు మోటారు ఇంజిన్లు వంటివి ఉపయోగించాల్సి వస్తోంది. దీంతో రైతులకు పెట్టుబడి తడిసి మోపెడవుతోంది. ఈ ఏడాదైనా వంతులవారీ విధానం లేకుండా సాఫీగా దాళ్వాసాగుకు నీటిని అందించాలని రైతులు కోరుతున్నారు. అదే క్రమంలో వరిసాగుకు కాకుండా కొంతమంది అధికారులు చేపల చెరువులకు ప్రాధాన్యత ఇస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా సాగునీటి సరఫరా జరిగేలా ప్రభుత్వం ముందుగానే చర్యలు తీసుకోవాల్సి ఉంది. గత కొన్నేళ్లుగా డెల్టా ఆధునికీకరణ పనులు జరగకపోవడంతో పంట కాలువలు మెరకదేరి నీరు కిందకు పారడం లేదు. దీంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే కాలువల్లో పేరుకుపోయిన కర్రనాచు, గుర్రపుడెక్కను తీయించడంతోపాటు దెబ్బతిన్న షట్టర్లకు మరమ్మతులు చేయించాల్సి ఉంది. పక్కా ప్రణాళికతో ముందుకు సాగకపోతే దాళ్వాలో రైతులు సాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడే ప్రమాదం ఉంది.

జలాశయాల్లో పుష్కలంగా నీళ్లు

తమ్మిలేరు రిజర్వాయర్‌లో 355 అడుగుల నీటిమట్టానికిగాను 347 అడుగుల నీటిమట్టంతో 2.7 టిఎంసిల నీటి నిల్వలు అందుబాటులో ఉన్నాయి. తమ్మిలేరు ప్రాజెక్టు కింద ఉన్న 8,200 ఎకరాలకు ఆయకట్టుకు సాగునీరు అందించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. కొవ్వాడ రిజర్వాయర్‌లో 90.50 అడుగుల నీటిమట్టానికిగాను 90.15 అడుగుల నీటిమట్టంతో 0.407 టిఎంసిల నీరు అందుబాటులో ఉంది. ఎనిమిది వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలుస్తోంది. ఎర్రకాలువ రిజర్వాయర్‌లో నీటిమట్టం 83.50 మీటర్లకుగాను 82.18 మీటర్లు నీటిమట్టంతో 3.29 టిఎంసిల నీరు అందుబాటులో ఉంది. ఎర్రకాలువ జలాశయం పరిధిలోని 15 వేల ఎకరాల పూర్తి ఆయకట్టుకు నీరందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

వచ్చే వారంలో జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం

సిహెచ్.దేవప్రకాష్, జిల్లా ఇరిగేషన్ అధికారి

దాళ్వాకు సంబంధించిన నీటి సరఫరాపై ఈ వారంలో తూర్పుగోదావరి జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం జరగనుంది. ఆ తర్వాత మన జిల్లాలో సమావేశం జరుగుతుంది. దాళ్వాలో సాగునీటికి సంబంధించి ఇబ్బంది ఉండదు. పూర్తి వివరాలు సాగునీటి సలహా మండలి సమావేశంలో వివరిస్తాం.

మధ్యాహ్న భోజనం నాణ్యతతో ఉండాల్సిందే

విద్యార్థులు, తల్లితండ్రుల సూచనలు పరిగణనలోకి తీసుకోండి

నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తీసుకుంటా

కలెక్టర్ వెట్రిసెల్వి హెచ్చరిక



విద్యార్థిని ప్రశ్నిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి - ఏలూరు

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యతను ఉపాధ్యాయులు పరిశీలించిన తర్వాతే విద్యార్థులకు అందించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక అశోక్‌నగర్‌లోని కెపిడిటి హైస్కూల్‌ను శనివారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యా బోధనల స్థాయిలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో కలిసి కలెక్టర్, డిఇఒ సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలో ఏజెన్సీ వారు, ఉపాధ్యాయులు ఎటువంటి రాజీ పడొద్దన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని, మధ్యాహ్న భోజనం రుచి, శుచి తప్పనిసరిగా ఉండేలా ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని అన్నారు. కెపిడిటి హైస్కూల్‌లో భోజనం నాణ్యతను విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కొంతమంది విద్యార్థులు ఇంటి వద్ద నుండి బాక్సుల్లో భోజనాన్ని తీసుకురావడంపై కలెక్టర్ వారిని పిలిచి అందుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేసి, నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో ఫ్యాన్లు తక్కువగా ఉన్నాయని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరారు. ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిఇఒను కలెక్టర్ ఆదేశించారు.

విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించిన కలెక్టర్

పాఠశాల తనిఖీలో భాగంగా 8వ తరగతిలో విద్యార్థినులను కలెక్టర్ కొన్ని ప్రశ్నలు వేశారు. ఇంగ్లీష్ పాఠ్యాంశాన్ని చదవాల్సిందిగా కలెక్టర్ విద్యార్థినులను కోరగా, చదవలేకపోవడం, ఉపాధ్యాయులను ప్రశ్నించగా వారు కూడా సక్రమంగా జవాబు ఇవ్వకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయిని మరింత పెంచేలా ఉపాధ్యాయులు బోధన చేయాలని కలెక్టర్ హితవు పలికారు. డిఇఒ వెంకటలక్ష్మమ్మ, ఎంఇఒ వి.అరుణ్‌కుమార్, పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోధ్యాయుడు నాగమునేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దోపిడీ లేని సమాజ స్థాపనే బాబూరావుకు నివాళి

సిపిఎం సీనియర్ నేత చింతకాయల బాబూరావు సంస్మరణ సభలో వక్తలు



సంస్మరణ సభలో మాట్లాడుతున్న బలరాం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

దోపిడీ లేని సమాజం కోసం సిపిఎం పూర్వ ఏలూరు జిల్లా కార్యదర్శి చింతకాయల బాబూరావు నిరంతరం తపించేవారని పలువురు వక్తలు అన్నారు. చింతకాయల బాబూరావు సంస్మరణ సభ శనివారం స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి అధ్యక్షతన జరిగింది. తొలుత బాబూరావు చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం, నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రజానాట్యమండలి నాయకులు పి.మంగరాజు గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం, సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఏలూరు జిల్లా నాయకులు యు.వెంకటేశ్వరరావు, సాలి రాజశేఖర్, సిపిఐ (ఎంఎల్) నాయకులు ఎంఎస్.నాగరాజు, సిపిఐ జిల్లా నాయకులు బండి వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డిఎన్‌విడి.ప్రసాద్, జిల్లా నాయకులు గుడిపాటి నరసింహారావు మాట్లాడుతూ బాబూరావు ఒక కార్మికునిగా, రైస్‌మిల్లు డ్రైవర్‌గా పని చేస్తూ సిఐటియు నాయకునిగా, సిపిఎం నాయకునిగా బాధ్యతలు స్వీకరించి కష్టజీవులకు అండగా, దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా పనిచేశారని అన్నారు. నేడు మతోన్మాదులు, పెట్టుబడిదారులు ప్రజలను కులాలు, మతాల పేరుతో విడదీసి రాజకీయాలు చేస్తున్నారని, శ్రామికవర్గాన్ని, పేదలను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దోపిడీ లేని సమాజాన్ని స్థాపించాలంటే కేవలం అది సోషలిజంతోనే సాధ్యమని అన్నారు. అందుకు బాబూరావు లాంటి వారు ఎంతోమంది నేడు అవసరమని తెలిపారు. కమ్యూనిస్టు ఉద్యమాలకు బాబురావు లేని లోటు తీర్చలేనిదన్నారు. బాబూరావు ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎం.నాగమణి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.లింగరాజు, జి.రాజు, కె.శ్రీనివాస్, పి.రామకృష్ణ, నేతలు తామా ముత్యాలమ్మ, జి.వెంకట్రావు, ఎస్.మహంకాళిరావు, ఎ.శ్యామలారాణి, పి.సూర్యారావు, ఏలూరు నగర కార్యదర్శి పి.రవికుమార్, నేతలు ఎం.ఇస్సాక్, అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థిపై బ్లేడుతో దాడి

సహచర విద్యార్థిపై అనుమానం

విచారణ చేపట్టిన అధికారులు

బాధిత విదార్థిని పరామర్శించిన ఎంఎల్ఎ రోషన్‌కుమార్

ప్రజాశక్తి - చింతలపూడి

ఒక విద్యార్థిపై సహచర విద్యార్థి బ్లేడుతో దాడి చేసిన ఘటన స్థానిక అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల (బాలురు) పాఠశాలలో ఐదో తరగతి విద్యార్థిపై అదే తరగతికి చెందిన విద్యార్థి పెన్సిల్ చెక్కే షార్పనర్ బ్లేడుతో దాడి చేసి పీకపై గాయపర్చి, అక్కడ నుంచి తప్పించుకున్నాడు. శనివారం తెల్లవారుజామున గాఢనిద్రలో ఉండగా ఈ ఘటన ఈ జరగడంతో బాధిత విద్యార్థి స్పృహలోకి రాలేదు. కొద్దిసేపటికి మంట పుట్టడంతో నిద్రలోంచి లేవగా పీక వద్ద నుంచి రక్తం కారుతోంది. దీంతో భయాందోళనకు గురైన బాధిత విద్యార్థి కేకలు వేయడంతో సిబ్బంది అక్కడికి చేరుకుని ప్రిన్సిపల్‌కు సమాచారం ఇచ్చి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధిత బాలునికి ఆరు కుట్లు పడ్డాయని, ఆరోగ్యం నిలకడగా ఉందని సిబ్బంది తెలిపారు. జిల్లా గురుకుల విద్యాలయాల జిల్లా కోఆర్డినేటర్ ఉమాదేవి పాఠశాలకు చేరుకుని విచారణ జరిపారు. ఘటనపై ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని తెలిపారు. దీనిపై చింతలపూడి ఎస్ఐ సతీష్‌ను వివరణ కోరగా ఘటన తమ దృష్టికి వచ్చిందని, విచారణ జరుగుతుందని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఎంఎల్ఎ సొంగా రోషన్‌కుమార్ హుటాహుటిన చింతలపూడి ఏరియా ఆస్పత్రికి చేరుకుని బాధిత విద్యార్థిని పరామర్శించారు. విద్యార్థికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. ఘటనపై ఉన్నతాధికారులతో మాట్లాడి స్థానిక విద్యాశాఖ, పోలీసు అధికారులతో సమీక్షించారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించాలని, విద్యార్థుల వద్ద పదునైన వస్తువులు లేకుండా చూడాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎంఎల్ఎ అధికారులను ఆదేశించారు.

అనుమతుల్లేకుండా హైస్కూల్ నిర్వహణ

నారాయణ విద్యాసంస్థ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ వినతి




వినతి అందిస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

అనుమతి లేకుండా నారాయణ జూనియర్ కాలేజీ భవనంలో హై స్కూల్ నడుపుతున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిఇఒ కార్యాలయంలో డివైఇఒ సిసికి శనివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్ మాట్లాడుతూ అనుమతి లేకుండా కళాశాల భవనంలో హైస్కూల్ తరగతులు నిర్వహించటం, ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను బూతులు తిట్టడం వంటి చర్యలపై విద్యాశాఖాధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని, దీనిని అలుసుగా తీసుకున్న యాజమాన్యం అధికారంలో ఉన్నామని, ఏం చేసినా చెల్లుబాటు అవుతుందనే ధోరణితో వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టం అందరికీ సమానంగా వర్తిస్తుందని గుర్తు చేస్తున్నామని, ఈ విషయంలో సంబంధిత విద్యాశాఖ అధికారులు తక్షణం జోక్యం చేసుకొని, కళాశాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా విద్యార్థులను చదువు, మార్కుల పేరుతో ఒత్తిడి చేస్తున్నారని, వారు పెట్టే పరీక్షల్లో మార్కులు తక్కువ వస్తే విద్యార్థుల మనోభావాలు దెబ్బతీసే విధంగా యాజమాన్యం ప్రవర్తిస్తుందని, గత నెలలో విద్యార్థులకు టాలెంట్ ఎగ్జామ్ పేరుతో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాల విద్యార్థులను ఆకట్టుకుని అడ్మిషన్లు ముందస్తుగానే ప్రారంభించేందుకు పరీక్షలు నిర్వహించారని, ఇటువంటి పరీక్షలు నిర్వహించకూడదని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసినా, కోర్టు ఆదేశాలను కూడా లెక్కచేయని పరిస్థితుల్లో నారాయణ విద్యాసంస్థ ఉందన్నారు. వెంటనే ఈ పాఠశాలపై తగిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికైనా సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు ఎం.జయంత్, ఎం.శివ, తదితరులు పాల్గొన్నారు.

జెడ్‌పి ఉద్యోగుల్లో 14 మందికి ఉద్యోగోన్నతి

ఉత్వరులను అందించిన జెడ్‌పి ఛైర్‌పర్సన్, డిప్యూటీ సిఇఒ



ఉద్యోగోన్నతి ఉత్తర్వులు అందిస్తున్న జెడ్‌పి ఛైర్‌పర్సన్ పద్మశ్రీ

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ యాజమాన్యంలో పని చేస్తున్న 14 మంది దిగువ శ్రేణి సిబ్బందికి ఎగువ శ్రేణి సహాయకులుగా ఉద్యోగోన్నతులు మంజూరు చేశారు. ఉద్యోగోన్నతి ఉత్తర్వులను జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఒ కె.భీమేశ్వర్ అందించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ ఉద్యోగులు సేవా మార్గంలో చూపిన నిబద్ధతకు గుర్తింపుగా ఉద్యోగోన్నతులు ఇవ్వడం సంతోషకరమని తెలిపారు. జెడ్‌పి డిప్యూటీ సిఇఒ భీమేశ్వర్ మాట్లాడుతూ ఈ ఉద్యోగోన్నతులు ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని పెంచడంతో పాటు కార్యాలయ పనితీరుపై పాజిటివ్ ప్రభావం చూపుతాయని అభిప్రాయపడ్డారు. ఉద్యోగోన్నతి పొందిన ఉద్యోగులు తమ శ్రమను గుర్తించిన జిల్లా పరిషత్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలుపుతూ, అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఒ ఐవి.రాఘవులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణకు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు ఇవ్వాలి

వర్ధంతి కార్యక్రమంలో సినీ నటులు సుమన్



మాట్లాడుతున్న సుమన్

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

పద్మభూషణ్ సూపర్ స్టార్ ఘట్టమనేని కృష్ణ చలనచిత్ర పరిశ్రమలో అజరామరమైన నటుడిగా నిలిచిపోయారని, ఆయనకు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు ఇవ్వాలని సినీ నటులు సుమన్ కోరారు. కృష్ణ తృతీయ వర్ధంతి కార్యక్రమం శనివారం ఏలూరు నగరంలో ఘనంగా నిర్వహించారు. ఏలూరులోని జన్మభూమి పార్క్‌లో ఉన్న కృష్ణ విగ్రహానికి సుమన్ నివాళి అర్పించారు. అనంతరం నగరంలోని ఒక ప్రయివేట్ ఫంక్షన్ హాలులో జరిగిన స్మారక సభలో ఆయన మాట్లాడారు. కృష్ణ తెలుగు చలనచిత్ర సీమలో చేసిన సేవలు అపారమన్నారు. సూపర్ స్టార్ కృష్ణ పేరిట అందించిన విశిష్ట వ్యక్తి పురస్కారం తనకు లభించడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా నగర ప్రముఖులు, అభ్యుదయవాదులు, వ్యాపారవేత్తలు, అభిమాన సంఘ ప్రతినిధులు సుమన్‌ను పూలమాలలతో సత్కరించారు. కృష్ణ చలనచిత్ర సేవలను స్మరించుకుంటూ అభిమానులు ఆయన నటించిన సూపర్ హిట్ పాటలు, సంభాషణలను ప్రదర్శించారు. కార్యక్రమం అనంతరం అవసరమైన వారికి అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త అంబికాకృష్ణ, ఉషా బాలకృష్ణ, కృష్ణ అభిమాన సంఘాలు, పలువురు పాల్గొన్నారు.

పది పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి



పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఆశ

ప్రజాశక్తి - ముదినేపల్లి

పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆశ అన్నారు. మండలంలోని ముదినేపల్లి, వడాలి ఎస్ఎస్‌సి పరీక్ష సెంటర్స్‌ను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె పరీక్షా కేంద్రాలన్ని పరిశీలించి అక్కడ ఉన్న క్లాస్ రూమ్స్, మౌలిక వసతులు, పరీక్షకు సంబంధించి ఫర్నీచర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల గురించి పలు సూచనలు చేసి బాగా చదవాలని సూచించారు. ఆమెతో పాటు ఎంఇఒ-1 రామారావు, ముదినేపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయకుమార్, వడాలి హైస్కూల్ హెచ్‌ఎం వి.ప్రభుదాస్, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

పంపకాల ఫీట్లు.. తప్పని తలపోట్లు..!



అధికార టిడిపిలో సంస్థాగత కమిటీల నియామకం, ప్రమాణ స్వీకారాల సందడి సాగుతోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చి సుమారు 17 నెలల అనంతరం, నామినేటెడ్ పదవుల భర్తీ అనంతరం చేపట్టిన టిడిపి సంస్థాగత ఎన్నికల్లో ఆశావహుల తాకిడి ఆ పార్టీలో ఎక్కువగానే కన్పిస్తోంది. అదే సమయంలో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండటంతో నేతలకు పదవుల పంపకం సులువే అయినా గ్రామ, మండలస్థాయి నేతల తీరుతో నియోజకవర్గ, జిల్లాస్థాయి నేతలు తలలు పట్టుకుంటున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఎంఎల్ఎలు ఉన్నా నియోజకవర్గం, మండలం, గ్రామస్థాయిలో పట్టుకోసం పైరవీలు సైతం సాగిస్తుండటం గమనార్హం. ప్రధానంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచి, ఎంపిపి, వైస్ ఎంపిపి, ఎంపిటిసి పదవులకు ఎవరనేది నిర్ణయించేసి, వారిని పక్కన బెట్టి మిగిలిన వారికి పదవులు కేటాయిస్తున్నారు. అయితే ఎన్నికలకు పరిస్థితి ఎలాగుంటుందోనని తాము ఎంపిపి, వైస్ ఎంపిపి, సర్పంచి పదవులకు ఎన్నికయ్యారు. పార్టీ పదవులు వదులుకుంటామని, అప్పటి వరకూ తమకే పార్టీ పదవులు కట్టబెట్టాలనడం కొన్ని చోట్ల ఆ పార్టీ జిల్లా, నియోజకవర్గ నేతలకు ఇబ్బందికరంగా తయారైంది. ఇక రిజర్వుడు నియోజకవర్గాల్లోనైతే ఆయా ప్రాంతాల్లో ఆధిపత్య కులాలకు చెందిన నేతలు తమ పట్టుకోసం పదవుల కేటాయింపు తాము చెప్పినట్లే సాగించాలని భీష్మించుకుని కూర్చుంటున్నారు. ఒక మండల, గ్రామస్థాయి పదవుల కోసం సైతం జిల్లా, రాష్ట్ర నేతల వద్దకు కార్యకర్తలను తీసుకుని వెళ్లే ప్రయత్నం చేస్తున్నారంటే ఆధిపత్య ధోరణి ఏస్థాయిలో ఉందో స్పష్టమవుతోంది. ఏదేమైనా స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే సంస్థాగత ఎన్నికలతో పదవుల పంపకాల్లో తమకు తలపోట్లు తప్పడం లేదని నియోజకవర్గ, జిల్లాస్థాయి నేతలు మాత్రం తలలు పట్టుకుంటున్నారు.

'మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే' అని మహనీయుడు కారల్ మార్క్స్ ఏనాడో చెప్పారు. అవన్నీ అక్షరసత్యమని మనకు ప్రత్యక్ష సాక్ష్యాలుగా ఈ కాలంలో చోటుచేసుకున్న ఘటనలు కన్పిస్తుండటం గమనార్హం.

తణుకు ప్రాంతంలో 2022లో ఒక యువతి సజీవ దహనం కేసులో ప్రధాన నిందితులు కన్న తండ్రి, అతని రెండో భార్యగా గుర్తించి వారిని అరెస్టు చేసి పోలీసులు జైలుకు పంపారు. 2022లో ముళ్లపూడి నాగహారిక సజీవ దహనం అప్పట్లో పెను సంచలనం సృష్టించింది. మృతురాలి అమ్మమ్మ నాగహారికను హత్య చేసి, దహనం చేసి, సజీవ దహనంగా చూపుతున్నారని మొత్తుకున్నా పట్టించుకున్న దాఖలాల్లేవు. అయితే తాజాగా ఫోరెన్సిక్ నివేదికలో నాగహారికను ముందే చంపి, ఆపై తగలబెట్టారని రావడంతో మృతురాలి కన్నతండ్రిని, అతని రెండో భార్యను అదుపులోకి తీసుకుని విచారించగా వారు నేరం అంగీకరించారు. దీనికి ప్రధాన కారణం నాగహారిక పేరున ఉన్న ఆస్తుల కోసమేనని తేలడం అందరినీ నివ్వెరపర్చింది. ఇటీవలే తుదిశ్వాస విడిచిన కవి అందెశ్రీ చెప్పినట్లుగా 'మాయమైపోతున్నాడమ్మా.. మనిషన్నవాడు' రీతిలో కరోనా కాలంలో ఇంటి యజమానిని కోల్పోయిన ఒక కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురైంది. ఈ క్రమంలో ఆ కుటుంబంలో పెద్ద కుమారుడు మానసిక సమస్యలకు గురయ్యాడు. అవి పెరిగి పెద్దయ్యి కన్న తల్లిని, సొంత తమ్ముడిని అర్ధరాత్రి వేళ అత్యంత పాశవికంగా నరికి చంపడం, ఆపై పోలీసులకు ఫోన్ చేసి తాను తన తల్లిని, తమ్ముడిని చంపేశానని చెప్పడం పోలీసులనే నివ్వెరపర్చింది. అంటే కరోనా కాలం నుంచి దెబ్బతిన్న ఆ కుటుంబాన్నీ సంబంధీకులుగాని, ఇటు పాలకులుగాని పట్టించుకోకపోవడం హత్యలకు దారితీసిందని చెప్పొచ్చు. మొత్తంగా ఈ రెండు ఘటనల్లో డబ్బే కీలకాంశం కావడం గమనార్హం.

- విఎస్ఎస్‌వి.ప్రసాద్

మహిళల భద్రతకు పటిష్ట చర్యలు

ఉమ్మడి జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్‌పి యు.రవిచంద్ర



ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

మహిళల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం మహిళల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక చట్టాలను అమలు చేసేందుకు కృషి చేస్తానని ఉమ్మడి జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్‌పి యు.రవిచంద్ర తెలిపారు. నగరంలోని మహిళా పోలీస్ స్టేషన్‌లో ఉమ్మడి జిల్లాల మహిళ పోలీస్ స్టేషన్ల డిఎస్‌పిగా ఆయన శనివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయనను మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా కౌన్సెలింగ్ సెంటర్లు, మహిళా రక్షణ విభాగల పూర్తి సమన్వయంతో పోలీసింగ్ నిర్వహిస్తామని తెలిపారు. జెడ్‌పిటిసి సభ్యులతో జిల్లాలో అన్ని పాఠశాలలో మహిళా రక్షణ పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

నవజాత శిశువుల సంరక్షణ వారోత్సవాలు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ఏలూరు సర్వజన ఆసుపత్రిలో నవజాత శిశువుల సంరక్షణ వారోత్సవాల సందర్భంగా తల్లుల కోసం అవగాహనా సమావేశం నిర్వహించామని జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డాక్టర్ శోభ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ శోభ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఒక నెల వయస్సు వరకు తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పీడియాట్రిషన్ డాక్టర్ బ్రహ్మయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియదర్శిని, పిపియూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆనంద్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పూజ, డిపిహెచ్ఎన్ఒ జ్యోతి, డెమో శ్రీనివాస్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో ఎంఎల్ఎ, శాప్ డైరెక్టర్, తదితర ప్రముఖులు, విద్యార్థులు

ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుక

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

ఆదివాసీ జాతి యోధుడు బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు కెఆర్.పురం ఐటిడిఎలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలవరం ఎంఎల్ఎ చిర్రి బాలరాజు, శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి హాజరయ్యారు. బిర్సా ముండా, కొమరం భీం, డాక్టర్ బిఆర్.అంబేద్కర్, ఆదివాసీ మహనీయుల విగ్రహాలకు ఎంఎల్ఎ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార - ఆర్గానిక్ ఫుడ్ స్టాల్‌ను రిబ్బన్ కట్ చేసి శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ప్రారంభించారు. విద్యార్థులు విన్యసించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి వారిని అభినందించారు. అనంతరం బిర్సా ముండా జయంతి సందర్భంగా వైజాగ్‌లో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్‌లో విజయాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కోట రామచంద్రపురం పంచాయతీ సర్పంచి ఉయికే బొజ్జి, ఎస్‌టి కమిషన్ సభ్యులు కాకి లక్ష్మి, గ్రీన్, బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, జనసేన మండలాధ్యక్షులు బుచ్చిరాజు, తదతరులు పాల్గొన్నారు.

లింగపాలెం ఎంఇఒగా వెంకటదుర్గారావు

ప్రజాశక్తి - లింగపాలెం



బాధ్యతలు స్వీకరిస్తున్న వెంకటదుర్గారావు

లింగపాలెం ఎంఇఒగా కె.వెంకటదుర్గారావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎంఇఒగా పని చేసిన రామారావు రిటైర్ కావడంతో ఆయన స్థానంలో వెంకట దుర్గారావు ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. నూతన విద్యాశాఖాధికారికి ఎంఇఒ-2 రవీంద్ర సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యాశాఖాధికారి వెంకట దుర్గారావు మాట్లాడుతూ మండలాల్లోని విద్యాభివృద్ధికి, పాఠశాలల అభివృద్ధికి కషి చేస్తానని అన్నారు.

కారాగారం సందర్శన

చింతలపూడి : చింతలపూడి మండల జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్.మధుబాబు శనివారం కారాగారాన్ని పర్యవేక్షించారు. నిందితుల కేసు వివరాలు, వారికి అందిస్తున్న ఆహార పదార్థాలు, మంచినీటి సౌకర్యాలు అనారోగ్యంగా ఉన్నవారికి అందించే వైద్య సదుపాయాలు, తదితర విషయాలు నిందితులను అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సలహాలు, జైలు నిందితులపై అందించిన సహాయంపై ఆరా తీశారు. అందరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. వంటశాల, స్టోర్ రూములను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపకారాగారా పర్యవేక్షణాధికారి కృపానందం, జైలు సిబ్బంది, ప్యానల్ లాయర్స్ ఎల్‌వి.చైతన్య, పిఎల్‌విఎన్.యేసురత్నం పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

ఎ ట్ట ఐ ం ల ో ని వ్యవసాయ పరపతి కేంద్రంలో 2025-26 ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం అధికారులు ఘనంగా ప్రారంభించారు. రైతులు, దళారులు, మధ్యవర్తులు, మిల్లర్ల చేతిలో నష్టపోకుండా ఉండేందుకు ఈ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. రైతులు విక్రయించే ధాన్యం విలువ వారివారి ఆధార్ అనుబంధిత బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ అవుతుందని చెప్పారు. కేంద్రాలు ప్రతి రోజూ ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు పనిచేస్తాయని తెలిపారు. తహశీల్దార్ నాగరాజు, సొసైటీ ఛైర్మన్ దుగ్గిన శ్రీను, వ్యవసాయాధికారి పోసారావు, పరింపూడి సర్పంచి ముప్పిడి విజయ్‌కుమారి పాల్గొన్నారు.

మహారాజశ్రీ కాకినాడ 5వ అదనపు జూనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో

O.S.No.600/2025

Between :

వుల్లి అచ్చెయ్యమ్మ
భర్త కృష్ణ, మెట్ట వీధి, G.మేడపాడు (v), సామర్లకోట మండలం. ...వాది

మరియు

మీసాల లక్ష్మణరావు
తండ్రి రామయ్య,గాంధి నగర్, అత్తిలి (v) & (m), W.G.Dist.
....ప్రతివాది

పై నెంబరు దావాలో ప్రతివాది శ్రీ కోర్టు వారు పంపిన సమన్లు వగైరాలు తీసుకోనికారణంగా వాది అభ్యర్థన మేరకు ప్రతివాదిని యీ ప్రకటన ద్వారా సదరు పై నెంబరు దావాలో హాజరు నిమిత్తం **ది. 31-12-2025** వేసినారు. సదరు తేదిని స్వయంగా గానీ, లాయరు ద్వారా గాని హాజరు అయి అభ్యంతరములు తెలుపని యెడల మీ పరోక్షములో తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

అవసరాల నాగరాజు, B.Sc., B.L.
అడ్వకేట్, డో.నెం. 8-13-9/23, Srya బిల్డింగ్
కాకినాడ. ప్రతాప్‌నగర్, కాకినాడ-4
ది.15-11-2025 సెల్: 99128 41155

సంక్రాంతి నాటికి రోడ్ల పనులు పూర్తి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - చింతలపూడి



అధికారులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ

సంక్రాంతి నాటికి చింతలపూడి నియోజకవర్గంలో రహదారుల పనులు పూర్తి చేస్తామని చింతలపూడి ఎంఎల్ఎ సొంగా రోషన్‌కుమార్ అన్నారు. ఏలూరు ఆర్అండ్‌బి సర్కిల్ కార్యాలయంలో అధికారులు, కాంట్రాక్టర్లతో శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. సంక్రాంతి నాటికి రహదారుల పనులన్నీ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆర్అండ్‌బి ఉన్నతాధికారులను కోరారు. రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరైనప్పటికీ, పనుల్లో జాప్యం చేయడం పట్ల ఒకింత అసహనాన్ని వ్యక్తం చేశారు. ఏలూరు-జంగారెడ్డిగూడెం రహదారి ఆరు కిలోమీటర్ల మేర రూ.10.30 కోట్ల వ్యయంతో నిర్మించనున్నట్లు రోషన్ కుమార్ తెలిపారు. సోమవారం నుంచి రోడ్డు పనులు ప్రారంభిస్తామని, ఆదివారం శంకుస్థాపన చేస్తామని రోషన్ కుమార్ పేర్కొన్నారు. ఆడమిల్లి వంతెన డైవర్షన్ పనులు రూ.20 లక్షలతో ప్రారంభించనున్నట్లు చెప్పారు.

సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయాలి

నూజివీడు విభాగ సహకార అధికారి రవికుమార్

ప్రజాశక్తి - ఆగిరిపల్లి



జెండా ఎగురవేస్తున్న రవికుమార్

సహకార సంఘాల బలోపేతానికి సంఘ ఛైర్‌పర్సన్స్‌తో కలిసి సహకార సంఘ సిబ్బంది కృషి చేయాలని నూజివీడు విభాగ సహకార అధికారి మరీదు రవికుమార్ కోరారు. 72వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా శనివారం ఆగిరిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో సంఘ ఛైర్‌పర్సన్ పల్లగాని గంగాధరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సహకార జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు డిసిపిసి మేనేజర్ శ్రీనివాసరావు, ఆగిరిపల్లి కెడిసిసి బ్యాంక్ చీఫ్ మేనేజర్ సిహెచ్.స్వాతి, బ్రాంచి మేనేజర్ బి.సుగుణ, సూపర్‌వైజర్ శ్రీధర్, మండల ఇన్‌ఛార్జి శ్రీకృష్ణ, పిఎసిఎస్ సిఇఒలు రంగారావు, రాజా రమేష్, ప్రకాశరావు, మధు, శ్రీనివాసరావు, హైమావతి, నరేంద్ర, ఫణీంద్ర, అనూష, పిఎసిఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

దీపక్ నెక్స్‌జెన్ ఫీడ్స్ నూతన శాఖ ప్రారంభం

ప్రజాశక్తి - దెందులూరు



బ్రాంచిని ప్రారంభిస్తున్న సుబ్రహ్మణ్యం

దీపక్ నెక్స్‌జెన్ ఫీడ్స్ లిమిటెడ్ వారి ఐ ఫీడ్ ఉత్పత్తుల పంపిణీదారులుగా వాల్వింన్ ఆక్వా ఆధ్వర్యంలో గుండుగొలనులో ఏర్పాటు చేసిన నూతన బ్రాంచిని నెక్స్ జెన్ ఛైర్మన్ అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం చేతులమీదుగా శనివారం ప్రారంభించారు. సంస్థ టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ ఎంవిడి.మల్లేశ్వరరావు, వాల్విన్ ఆక్వా సంస్థ డైరెక్టర్ కురేళ్ల రాజేంద్ర ప్రభు, నూతన బ్రాంచి అధినేతలు ఎంవివిఎస్.వేగేశ్న సురేష్‌రాజు, తరుణ్‌రాజు, విజయేంద్రవర్మ పూజాకార్యక్రమాలు నిర్వహించారు. కేంద్రంలో దీపక్ నెక్స్‌జెన్ కంపెనీ వారి రొయ్యల మేతలు, ఐ ఫీడ్, దీపక్ నెక్స్‌జెన్ బయోటిక్ ఆక్వా మందులు లభిస్తాయని ఎన్‌విఎస్.వర్మ తెలిపారు. ఈ కేంద్రంలో నీటి పరీక్షలు, రొయ్య పరీక్షలు, మట్టి పరీక్షలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఆక్వా ల్యాబ్‌ను ఎంవిడి.మల్లేశ్వరరావు ఆఫీసు బ్లాక్‌ను, బోసిరాజు డెల్టాఫార్మేర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మామిల్లపల్లి పార్థసారధి, పెన్మత్స శివనాగ రాజు, యు.వెంకట్, కె.శ్రీనివాస్, శరత్‌చంద్ర, వినాయక్, వినయ్, సీతయ్య, రైతులు పాల్గొన్నారు.

రైతుల ఆర్థికాభివృద్ధికి సొసైటీల సహకారం

ప్రజాశక్తి - టి.నరసాపురం

రైతుల ఆర్థికాభివృద్ధికి సొసైటీలు సహకారం అందిస్తాయని టి.నరసాపురం సొసైటీ ఛైర్‌పర్సన్ జోనుబోయిన సోంబాబు అన్నారు. 72వ అఖిల భారత సహకార వారోత్సవాలను పురస్కరించుకుని టి.నరసాపురం సొసైటీ ఆవరణలో శనివారం సంఘం ఆధ్వర్యంలో ఛైర్మన్ జోనుబోయిన సోంబాబు జెండా ఆవిష్కరించి వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ పర్సన్ మెంబర్లు ఉయ్యూరి నాగమణి, మోదుగు వెంకట రామారావు, మోహన్, పెద్దిన సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజాన్ని సాధించాలి

ప్రజాశక్తి - ముసునూరు



అవగాహనా ర్యాలీ

ప్లాస్టిక్ రహిత సమాజాన్ని సాధించాలని డిఎల్‌పిఒ సుందరి అన్నారు. ముసునూరులో ఎంపిడిఒ పిల్లి ఏసుబాబు ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కొండేటి విజయలక్ష్మి, సొసైటీ ఛైర్మన్ దేవినేని శ్రీధర్, తెలుగు యువత నియోజకవర్గ కార్యదర్శి కొండేటి బాబి, టిడిపి వలసపల్లి గ్రామ అధ్యక్షులు మెదరమెట్ల సురేంద్ర, ఉప సర్పంచి తోట శ్రీను, ఎంఇఒ బివిఎస్.సుబ్బారావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కె.వెంకటేష్, సీనియర్ అసిస్టెంట్ ఎస్.శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ సామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

పలువురికి జిల్లా పంచాయతీ అధికారి అభినందన

ప్రజాశక్తి - భీమడోలు



ప్లాస్టిక్ ఇన్సులేటర్‌ను పరిశీలిస్తున్న అనురాధ

మండలంలోని పొలసానిపల్లి గ్రామాన్ని ఫ్రెండ్లీ ఎకో విలేజ్‌గా తీర్చిదిద్దుతున్న సర్పంచి షేక్ రహీమా బేగం హసేన, గ్రామపంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, వీరికి మార్గదర్శకం చేస్తున్న భీమడోలు ఎంపిడిఒ పద్మావతి దేవి కృషి అభినందనీయమని జిల్లా పంచాయతీ అధికారి కొడాలి అనురాధ అన్నారు. స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వ్యక్తిగత పరిశుభ్రత- సామాజిక పరిశుభ్రత కార్యక్రమాన్ని పరిశీలించేందుకు జిల్లా పంచాయతీ అధికారి శనివారం పొలసానిపల్లి గ్రామాన్ని సందర్శించారు. వివిధ అంశాలను తనిఖీ చేశారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పారిశుధ్య కార్మికులు ఇతర ప్రముఖులతో టీ విత్ డిపిఒ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీ తరపున పారిశుధ్య కార్మికులకు దుస్తులు అందించారు. చివరిగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడ విద్యార్థులతో మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ సుబ్బారావు, విఆర్ఒ సాల్మన్ రాజు పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

రేషన్ బియ్యం పట్టివేత

చింతలపూడి :అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్నట్లు విజిలెన్స్ ఎస్ఐ రంజిత్, చింతలపూడి సివిల్ సప్లై డిటి దుర్గాప్రసాద్ తెలిపారు. రేషన్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు ఫాతిమాపురం అడ్డ రోడ్డు వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అశోక్ లే ల్యాండ్ బడా దోస్త్ వాహనాన్ని విజిలెన్స్, రెవెన్యూ, పౌర సరఫర అధికారులు సంయుక్తంగా తనిఖీ చేశారు. 35.09 క్వింటాళ్ల రేషన్ బియ్యం అక్రమంగా రవాణా జరుగుతున్నట్లు గుర్తించారు. రూ.1,40,360 విలువైన బియ్యం, వాహనం సీజ్ చేసి పలువురిపై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

పాస్‌పోర్టు పోయింది

పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం వల్లూరు గ్రామానికి చెందిన ఆరుమిల్లి కనక నాగరాజు తండ్రి : వెంకట సుబ్బారావు అను నేను నా యొక్క పాస్‌పోర్ట్ పడిపోయింది. ఇంటి దగ్గర నుండి జిరాక్స్ వెళుతుండగా నాయొక్క పాస్ పోర్ట్ నంబర్ : E3891851 గల పాస్‌పోర్ట్ ఎవరికైనా దొరికినయెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియచేయగలరు.

అడ్రస్ : **ఆరుమిల్లి కనక నాగరాజు**
తండ్రి : వెంకట సుబ్బారావు
వల్లూరు, ఆచంట మండలం
ప.గో.జిల్లా. సెల్ : 7382086737

డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F.No. 15/2024

Between:
M/s మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, తణుకు బ్రాంచ్ ...డిస్పూటెంట్
And
Mr Cheekatla Sivaji Ganesh and Others ...అపోనెంట్స్

Opp: 3. Thandra Venkata Seshi Reddy, S/o. T. Ramana Reddy, Hindu, Aged 54 Years, Govt. Empoyee Medical Officer, Primary Health Centar, Emp Code.1612498, Nellipaka, Yetapaka Mandal, Alluri Seeta rama raju District. 507129

Opp: 8. Thiparala Charles Paul, S/o. T. Luther Paul, Hindu, Aged 42 Years, Govt Empoyee, Senior Assistant Primary Health Centar, Emp Code. 0300997, Nellipaka, Yetapaka Mandal, Alluri Seeta ramaraju District. 507134. D.No: PHC Quarters Old Govt. Hospital, Chintoor, Alluri Seetaramaraju District. Pin. 507134.

Opp: 9. Palleti Srinivasu, S/o. P. Chanrarao, Hindu, Aged 50 Years, Govt Empoyee, Junior Asst. Cum Typist, Primary Health Centar, Emp.Code. 0338544, Jeediguppa, Vr Puram Mandal, Alluri Seeta rama raju District. Pin. 507135. D.No: PHC Quarters, Old Govt Hospital, Chintoor, Alluri Seetaramaraju District. Pin. 507135.

పై నెంబరు దావాలో అపోనెంట్స్ 3 మరియు 8 మరియు 9వ అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్ /ఆర్బిట్రేటర్ ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం **ది. 21-11-2025 వ తేదిన** వాయిదా వేసినారు. కావున ఆ రోజున **ఉదయం 10-30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ ఏలూరు వారి ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 21-11-2025
(శ్రీ డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రై॥ లిమిటెడ్,
మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్పూటెంట్
O. NAGENDRA KRISHNA
Advocete, Tanuku

డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F.No. 168/2024

Between:
M/s మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, తణుకు బ్రాంచ్ ...డిస్పూటెంట్
And
Ms Gunnam Saroja and Others ...అపోనెంట్స్

Opp: 2. Gunnam Satyanarayana, S/o. G. Radhakrishna, Hindu, Aged 47 Years, Business, Prop: Dharani Agencies, Apsara Theatre Road, M.V. Peta, Rajahmundry, E.G. Dist. Pin. 533101. H/o. D.No: 2-4-23/1, Bhupathi Vari Street, Narasapuram (Mandal), W.G. Dist. Pin.534275.

Opp: 3. Valavala Naga Venkata Kumar, S/o V. Nageswara Rao, Hindu, Aged 43 Years, Business, Prawn: Culture, Muddulavari Street, Roypeta, Narasapuram (Mandal), W.G. District. Pin. 534275 H/o. D.No: 15-1-40/1, Muddulavari Street, Roypeta, Narasapuram (Mandal), W.G. District. Pin. 534275

Opp: 4. Veligatla Satyanarayana, S/o V. Ramarao, Hindu, Aged 48 Years, Business, Prop: Sri Ramteja Studio, Near Andhra Bank, Kovela Street, Narasapuram (Mandal), W.G. District. Pin. 534275. H/o. D.No: 3-1-21, Near Andhra Bank, Kovela Street, Narasapuram (Mandal), W.G. District. Pin. 534275.

పై నెంబరు దావాలో అపోనెంట్స్ 2 మరియు 3 మరియు 4 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్ /ఆర్బిట్రేటర్ ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం **ది. 21-11-2025 వ తేదిన** వాయిదా వేసినారు. కావున ఆ రోజున **ఉదయం 10-30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ ఏలూరు వారి ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 21-11-2025
(శ్రీ డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రై॥ లిమిటెడ్,
మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్పూటెంట్
O. NAGENDRA KRISHNA
Advocete, Tanuku

డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F.No. 161/2024

Between:
M/s మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, తణుకు బ్రాంచ్ ...డిస్పూటెంట్
And
Mr Shaik Alla Bhakshu and Others ...అపోనెంట్స్

Opp: 3. Chakka Vera Venkata Srinivasu, S/o. Ch Sri Ramamurthy, Hindu, Aged 51 Years, Empoye, M P H E O, Emp Coad. 0433189, Pramiry Health Centar, Kamavarapukota, Jangareddigudem Mandal, Eluru District. Pin. 534449. H/o.D.No: 1-3-245, Ground Floor Narayana Apartments, Sai Suraj Nagar, Near Nukalamma Gudi, Jangareddigudem Mandal, Eluru District. Pin. 534447.

పై నెంబరు దావాలో అపోనెంట్స్ 3వ అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్ /ఆర్బిట్రేటర్ ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం **ది. 21-11-2025 వ తేదిన** వాయిదా వేసినారు. కావున ఆ రోజున **ఉదయం 10-30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ ఏలూరు వారి ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 21-11-2025
(శ్రీ డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రై॥ లిమిటెడ్,
మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్పూటెంట్
O. NAGENDRA KRISHNA
Advocete, Tanuku

డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F.No. 162/2024

Between:
M/s మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, తణుకు బ్రాంచ్ ...డిస్పూటెంట్
And
Ms Kanuri Satya Sundhari and Others ...అపోనెంట్స్

Opp: 4. Dasari Tirumaleswari, W/o. Satya Chandra Mukesh, Hindu, Aged 39 Years, Empoye, Emp I.d 0557891, Sec Gr Teachar, MPP School, (Main), Gowripatnam, Devarapalli Mandal, E.G.District. Pin. 534313. H/o.D.No: 5-36/3, Near Nava Bharat Gate, Govardhanametta Road, 1 Pangidi, Kovvuru Mandal, E.G. District.

Opp: 5. Shaik Nagul Meera, S/o. Sk Hussain, Hindu, Aged 44 Years, Empoye Emp No. 0556828, JR Lecturer, Govt Jr College, Innispeta Near Rallway Quarters, Rahahmandry, E.G. District. Pin. 533101. H/o.D.No: 115-15-371, Kontamuru, Near Subrahmanayam Tempul, Rajahmundry E.G. District. Pin. 533102.

Opp: 8. Sandaka Satyanarayana, S/o. S. Suryarao, Hindu, Aged 59 Years, Empoyye, Emp No. 0428205, SEC Gr Teacher, MPP School (Main), Hukumpeta, Gopalapuram Mandal, E.G. Distict, Pin. 534318. H/o.D.No: 4-5-32/2, Vegivari Chavadi, Vanapalli Nagaraju, Near Bhavya Grand, Kovvuru, E.G. District. Pin. 534318

పై నెంబరు దావాలో అపోనెంట్స్ 4 మరియు 5 మరియు 8 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్ /ఆర్బిట్రేటర్ ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం **ది. 21-11-2025 వ తేదిన** వాయిదా వేసినారు. కావున ఆ రోజున **ఉదయం 10-30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ ఏలూరు వారి ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 21-11-2025
(శ్రీ డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రై॥ లిమిటెడ్,
మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్పూటెంట్
O. NAGENDRA KRISHNA
Advocete, Tanuku

డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F.No. 164/2024

Between:
M/s మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, తణుకు బ్రాంచ్ ...డిస్పూటెంట్
And
Ms Achanta Vijaya and Others ...అపోనెంట్స్

Opp: 2. Kanuri Venkta Ramana Mohanarao, Hindu, Aged 60 Years, Empoye, Duputy Meneger, Emp I.d 00337924, State of India, Gummuluru, Poduru (Mandal), W.G.District. Pin. 534327. H/o.D.No: 13-26-10, Kanuri Vari Street, Ramachandrarao Peta,Tadepalligudem (Mandal), W.G. District. Pin. 534102.

Opp: 6. Saipireddy Giridhararao, S/o. Gangadhararao, Hindu, Aged 48 Years, Empoye Sec Gr Teacher, Emp i.d. 0439456, MPP School, Seetharamapuram, Peravaly Mandal, W.G. District. Pin. 534330. H/o.D.No: 1-103, Abbavarappadu, Near New Colony, Peeravali Mandal, W.G. District. Pin. 534330

Opp: 8. Kaligotla Sai Sri Vithal, S/o. K. Vijya Rajeswararao, Hindu, Aged 26 Years, Empoyye, Emp i.d. 24415910, SR Tech Associatae, BA Continuum India, (P), Ltd, Bl No. 2A, Mindstace Raheja It Park, Hitech Citi, Madhapur, Hyderabad, Telangana Street, Pin. 500081. H/o.D.No: 1-82/P, Sri Lakshmi Boys Houstal, Kavuru Hills Phasi -1, Kavuru Hills, Madhapuru, Hyderabad, Telangana Street, Pin. 500033.

పై నెంబరు దావాలో అపోనెంట్స్ 2 మరియు 6 మరియు 8 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్ /ఆర్బిట్రేటర్ ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం **ది. 21-11-2025 వ తేదిన** వాయిదా వేసినారు. కావున ఆ రోజున **ఉదయం 10-30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ ఏలూరు వారి ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 21-11-2025
(శ్రీ డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రై॥ లిమిటెడ్,
మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్పూటెంట్
O. NAGENDRA KRISHNA
Advocete, Tanuku

డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F.No. 166/2024

Between:
M/s మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, తణుకు బ్రాంచ్ ...డిస్పూటెంట్
And
Ms Vaddi Satyavathi and Others ...అపోనెంట్స్

Opp: 5. Kota Srinivasa Kumar, S/o. K. Janaki Ram, Hindu, Aged 38 Years, Employee, Senior Asst, O/o. Thasildar (MRO Office), Emp Code: 0435045, Tanuku (Mandal), W.G. District. Pin. 534211. H/o. D.No: 54-16-9, Near Pratibha School, Vidya Nagar, Rajahmandry, E.G. Dist. Pin.533103.

Opp: 6. Veludurthi Pothuraju, S/o. V. Subbarao, Hindu, Aged 48 Years, Employee, Mandal Revunue Inspector, O/o. Thasildar (MRo Office), Iragavaram (Mandal), W.G. District. Pin. 534217. H/o. D.No: 13-3-19, Veludurthi Vari Street, Old Town, Tanuku (Mandal) W.G. District. Pin. 534211.

పై నెంబరు దావాలో అపోనెంట్స్ 5 మరియు 6 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్ /ఆర్బిట్రేటర్ ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం **ది. 21-11-2025 వ తేదిన** వాయిదా వేసినారు. కావున ఆ రోజున **ఉదయం 10-30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ ఏలూరు వారి ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 21-11-2025
(శ్రీ డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రై॥ లిమిటెడ్,
మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్పూటెంట్
O. NAGENDRA KRISHNA
Advocete, Tanuku

డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F.No. 165/2024

Between:
M/s మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, తణుకు బ్రాంచ్ ...డిస్పూటెంట్
And
Mr Mohammed Rehaman Shariff and Others ...అపోనెంట్స్

Opp: 1. Mohammed Rehaman Shariff, S/o. Md. Sarajuddin, Hindu, Aged 33 Years, Business, Proprietor, Cold Fish, near Big Mosque, Akividu (Mandal), W.G.District. Pin. 534235.

Opp: 3. Shaik Arif, S/o. Sk Jahangeer, Hindu, Aged 36 Years, Business, Prop, Arif Fish Packing, Opp. Small Mosque, Akividu (Mandal), W.G.District. Pin. 534235. D.No: 14-17/1, Near Urdu School, Small Mosque, Akividu (Mandal), W.G. District. Pin. 534235.

Opp: 5. Mohmmed Sirajuddin, S/o. Md. Babjan, Hindu, Aged 55 Years, Business, Fish Commission Agent, PP Road, Near Big Mosque, Akividu (Mandal), W.G. District. Pin. 534235. H/o.D.No: 5-50/51, PP Road, Near Big Mosque, Akividu (Mandal), W.G. District. Pin. 534235

Opp: 6. Mohmmued Sajeda Begum, W/o. Md. Sirajuddin, Hindu, Aged 50 Years, Business, Fish Commission Agent, PP Road, Near Big Mosque, Akividu (Mandal), W.G. District. Pin. 534235. H/o.D.No: 5-50/51, PP Road, Near Big Mosque, Akividu (Mandal), W.G. District. Pin. 534235

పై నెంబరు దావాలో అపోనెంట్స్ 1 మరియు 3 మరియు 5 మరియు 6 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్ /ఆర్బిట్రేటర్ ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం **ది. 21-11-2025 వ తేదిన** వాయిదా వేసినారు. కావున ఆ రోజున **ఉదయం 10-30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ ఏలూరు వారి ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 21-11-2025
(శ్రీ డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రై॥ లిమిటెడ్,
మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్పూటెంట్
O. NAGENDRA KRISHNA
Advocete, Tanuku

డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F.No. 167/2024

Between:
M/s మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, తణుకు బ్రాంచ్ ...డిస్పూటెంట్
And
Mr Cheekatla Sivaji Ganesh and Others ...అపోనెంట్స్

Opp: 1. Cheekatla Sivaji Ganesh, S/o. Ch. Satyanarayana Murthy, Hindu, Aged 46 Years, Govt Employee, Senior Asst, Emp Code: 0436654, Primary Health Centre, Rekhapally, Vara Ramachandra Puram Mandal, Konaseema District.- 533349. D.No: 1-15, Ramalayam Street, Pullayya Gudem, Tadepalli Gudem Mandal, W.G. Dist. Pin. 534406.

Opp: 3. Bobburi Ravikanth, S/o. B.Hanumatharao, Hindu, Aged 53 Years, Sr Asst, Emp Code: 1613459, Primary Health Centre, Kuturu, Kunavaram Mandal, Alluri Sita Ramaraju District. Pin. 507123. H/o. D.No: 2-1, Near Govt Hospital, Quarteers, Chinturu, Alluri Sita Ramaraju District. Pin. 533347.

Opp: 4. Cheekatla Anand Kumar, S/o. Ch. Ananda Raju, Hindu, Aged 40 Years, Business, Prop: Kalyan Traders, Near Anjaneya Statue, Pullayyagudem, Tadepalli gudem Mandal, W.G. District. Pin. 534406. D.No: 1-49, Sachivalayam Road, Near Sivalayam, Near Vinayaka Tempul, Pullayyagudum, Tadepalligudem Mandal, W.G. District. Pin. 534406.

Opp: 5. Cheekatla Nagamani, W/o. Ch. Satyanarayana Murthy, Hindu, Aged 74 Years, Housewiff, D.No: 1-15, Ramalayam Street, Pullayyagudum, Tadepalli gudem Mandal, W.G District. Pin. 534406.

పై నెంబరు దావాలో అపోనెంట్స్ 1 మరియు 3 మరియు 4 మరియు 5 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్ /ఆర్బిట్రేటర్ ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం **ది. 21-11-2025 వ తేదిన** వాయిదా వేసినారు. కావున ఆ రోజున **ఉదయం 10-30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ ఏలూరు వారి ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 21-11-2025
(శ్రీ డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రై॥ లిమిటెడ్,
మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్పూటెంట్
O. NAGENDRA KRISHNA
Advocete, Tanuku

ప్రకటన

మహారాజశ్రీ నర్సాపురం ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

O.S.No.215/2024

Between:
వాది : కర్రి పద్మావతి
And
ప్రతివాదులు : 1.కలిగితి విజయ ప్రసాద్
2.కలిగితి విజయ కుమార్
To.
2వ ప్రతివాది :
కలిగితి విజయ కుమార్, తండ్రి వెంకటరావు, డోర్‌నెం.7-88/1, గోల్లెపర చెరువు గట్టు, H/o.యలమంచిలి, యలమంచిలి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో 2వ ప్రతివాది హాజరు నిమిత్తం ది.10-12-2025 సం. తేదికి వాయిదా వేసి ఉన్నారు. కావున సదరు వాయిదా రోజున పైకోర్టు వారి ఎదుట ఉదయం 10.30 ని.లకు స్వయంగా కానీ న్యాయవాది ద్వారా కానీ హాజరు అయి మీ వాదన దాఖలు చేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు దావా ముందు గ్రంథము జరుపబడును.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

శ్రీ మేడపాటి వెంకట రామారెడ్డి
నర్సాపురం న్యాయవాది, పాలకొల్లు
తేది.12-11-2025 పశ్చిమ గోదావరి జిల్లా.

డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F.No. 160/2024

Between:
M/s మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, తణుకు బ్రాంచ్ ...డిస్పూటెంట్
And
Mr Saladi Murthy Raju and Others ...అపోనెంట్స్

Opp: 1. Saladi Murthy Raju, S/o. S. Ramakrishna Rao, Hindu, Aged 46 Years, Business, Prop: Raja Pipes, D.No: 10-29-31/1, Near LLM Church, Bhagyalakshmipet, Tadepalligudem (Mandal), W.G. District. Pin. 534102. R/o. D.No. 10-29-31/1, Near LLM Church, Bhagtalakshmipet, Tadepalligudem (Mandal), W.G. District, Pin. 534102

Opp: 3. Vesta Sri naga veera Satya Raj Kumar, S/o. V V. Satyanarayana, Hindu, Aged 37 Years, Income Tax Consultant, Durga Devi Associates, Kamashi Complex, Tadepalligudem (Mandal), W.G. District, Pin. 534102. R/o.D.No: 10-29-3/1, Near LLM Church, Bhagyalakshmipet, Tadepalligudem (mandal), W.G. District. Pin. 534102

Opp: 5. Seelam Srinivasa Rao, S/o. S. Suryanarayana, Hindu, Aged 43 Years, Business, Prop: Hindhustan Road Ways, R/o. D.No: 7-2-3, Opp Kapu Yuvata Office, Kagita Vari Street, Masid Centar, Tadepalligudem (Mandal), W.G. District. Pin. 534101.

Opp: 8. Saladi Devi Kumari, W/o. S. Murthyraju, Hindu, Aged 35 Years, Business, Prop: Sri Sai Dharani Wholesalers, Near LLM Church, Bhagyalakshmipet, Tadepalligudem (Mandal), W.G.District. Pin. 534102. R/o.D.No: 10-29-31/1, Near LLM Church, Bhagyalakshmipet, Tadepalligudem (mandal), W.G. District. Pin. 534102

పై నెంబరు దావాలో అపోనెంట్స్ 1 మరియు 3 మరియు 5 మరియు 8వ అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్ /ఆర్బిట్రేటర్ ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం **ది. 21-11-2025 వ తేదిన** వాయిదా వేసినారు. కావున ఆ రోజున **ఉదయం 10-30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ ఏలూరు వారి ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 21-11-2025
(శ్రీ డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రై॥ లిమిటెడ్,
మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్పూటెంట్
O. NAGENDRA KRISHNA
Advocete, Tanuku

డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F.No. 14/2024

Between:
M/s మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, తణుకు బ్రాంచ్ ...డిస్పూటెంట్
And
Mr Karri Satyanarayana Reddy and Others ...అపోనెంట్స్

Opp: 2. Kanikala Satish, S/o. K. Sathi Raju, Hindu, Aged 46 Years, Mechanic O/o Asst. Divisional Engineer, H.T. Meters-2, Sub. Divisionan A.P.E.P.D.C. Ltd, Tadepalligudem (Mandal), W.G. District. Pin. 534102. D.No: 36-4-73/5, Sriram Nagar, Pydiparru, Tanuku Mandal, W.G District. Pin. 534211.

Opp: 3. Andaluri Nandeswarao, S/o. A. Satyam, Hindu, Aged 55 Years, Govt Empoye, Village Revenue Officer, Emp Code. 14098000, O/o. Grama Sachivalayam, Ainaparru, Iragavaram Mandal, W.G. District. Pin. 534217. D.No: 1-135 & 1-136, Mastan Gari Street, Mulaparru, Penugonda Mandal, W.G. District. Pin. 534123.

Opp: 4. Pullabatla Venkata Ramana, S/o. P. Sriniasamurthy, Hindu, Aged 58 Years, Govt Empoyee, Record Asst, M.A.O.M. Girls High school, Tallamudumurupadu, Tadepalligudem Mandal, W.G. District. Pin. 534166. D.No: 1-18 (Lig), Housing Board Colony, Near Kanakadurga Tempul, Tadepalligudem (Mandal), W.G. District. Pin. 534101.

Opp: 5. Bandi Jayaraju, S/o. B. Satyanarayana, Hindu, Aged 38 Years, Govt Empoyee, Asst Meneger, State Bank of India, Amalapuram (Mandal), Konaseema District. Pin. 533201. D.No: 4-31, Old Market Street, Harijanapeta, Penumantra, W.G. District. Pin. 534124.

పై నెంబరు దావాలో అపోనెంట్స్ 2 మరియు 3 మరియు 4 మరియు 5 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్ /ఆర్బిట్రేటర్ ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం **ది. 21-11-2025 వ తేదిన** వాయిదా వేసినారు. కావున ఆ రోజున **ఉదయం 10-30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ ఏలూరు వారి ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 21-11-2025
(శ్రీ డిప్యూటీ రిజిష్టరర్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రై॥ లిమిటెడ్,
మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్పూటెంట్
O. NAGENDRA KRISHNA
Advocete, Tanuku

జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి

జిల్లా జడ్జి షేక్ సికిందర్ భాషా

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం కోర్ట్ ఆవరణలో డిసెంబర్ 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను తాడేపల్లిగూడెం కోర్టు పరిధిలో గల కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మండల లీగల్ సర్వీసెస్ ఛైర్మన్, 11వ అదనపు జిల్లా జడ్జి షేక్ సికిందర్ భాషా కోరారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన కేసులలో వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీ చేయుటకు సహకరించవలసిందిగా శనివారం అదనపు జిల్లా జడ్జి కోర్టులో న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కక్షిదారులు రాజీ పడదగిన సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, మోటార్ వాహన ప్రమాద బీమా కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు, మెయింటినెన్స్ కేసులు రాజీ చేసుకోవచ్చని, దీని వల్ల సమయం, డబ్బు ఆదా అవుతుందని తెలిపారు. రాజీ చేసుకునే సివిల్ కేసులు కోర్టు ఫీజు రిఫండ్ అవుతుందని ఆయన తెలిపారు. సీనియర్ సివిల్ జడ్జి కె.మాధవి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.సూర్యకిరణశ్రీ, ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.లలితాదేవి, రెండవ అదనపు జిల్లా జడ్జి ఇ.అన్నామణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ప్రజాశక్తి - నరసాపురం

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు(డిసిసిబి) నరసాపురం బ్రాంచి పరిధిలో గల సహకార సంఘంలో నాబార్డ్ వారి సౌజన్యంతో ఖాతాదారుల ఆర్థిక అక్షరాస్యత అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ఎల్‌సి కౌన్సిలర్ ఎం.బాలకృష్ణ మాట్లాడుతూ బ్యాంకు అందిస్తున్న రూపే డెబిట్ కార్డు, మొబైల్ బ్యాంకింగ్, పిఎంజెజెబివై, పిఎంఎస్‌బివై ఇన్సూరెన్సు పథకాల ప్రయోజనాలు వివరించారు. బ్రాంచి మేనేజర్ పిబి.శ్రావణి, సూపర్‌వైజర్ ఎం.రామచంద్రరావు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఆధార్ క్యాంపులు

ప్రజాశక్తి - నరసాపురం

ఈనెల 17 నుండి 26 వరకూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య తెలిపారు. టౌన్‌లోని గౌతమి, ఆదిత్య, శ్రీసూర్య జూనియర్ కాలేజ్, జె.సికిలే స్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంపులో ఆధార్ కార్డుల తప్పులను సరిచేసుకొనుట, బాల ఆధార్లు పొందుట, కొత్తగా ఆధార్ కార్డు నమోదు చేయించు కొనవలసిందిగా కమిషనర్ సూచించారు.

నేడు ఇద్దరు మంత్రులు రాక

ప్రజాశక్తి - పెనుమంట్ర

ఈనెల 16వ తేదీ ఆదివారం ఉదయం మండలంలోని మార్టేరుకు ఇద్దరు రాష్ట్ర మంత్రులు రానున్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రెడ్డి సంఘం, స్థానిక పంచ గ్రామాల రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యాన ఆదివారం ఉదయం 11 గంటలకు జరిగే ప్రథమ స్వాతంత్ర సమర యోధులు ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి విగ్రహం ఆవిష్కరణలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి బిసి.జనార్ధన రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖా మంత్రి ఎం.రామ్ ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారు. కాగా ఈ కార్యక్రమంలో ఆచంట, అనపర్తి ఎంఎల్ఎలు పితాని సత్యనారాయణ, నల్లిమిల్లి రామకృష్ణా రెడ్డి, విగ్రహ దాత కెవివి.సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. విగ్రహావిష్కరణకు ముందు భారీ ర్యాలీ, ఆవిష్కరణ అనంతరం సభ, తదుపరి కార్తీక అన్న సమారాధన జరుగుతుందని ఉమ్మడి ప.గో జిల్లా రెడ్డి సంఘ అధ్యక్షులు ద్వారంపూడి వేణు గోపాల కృష్ణారెడ్డి, స్థానిక పంచ గ్రామ రెడ్డి సేవా సంఘం అధ్యక్షులు కెకెఆర్.చంద్ర శేఖర రెడ్డి(ఆచారి) ఇక్కడ తెలిపారు.

రేపటి నుండి కుష్టు వ్యాధి నిర్మూలనా కార్యక్రమం

ప్రజాశక్తి - గణపవరం

గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యాన ఈనెల 17 నుండి 30 వరకు జాతీయ కుష్టువ్యాధి నిర్మూలనా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ పి.కిరణ్మయి శనివారం చెప్పారు. ఈ వ్యాధి 2027 నాటికి నిర్మూలించాలనే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఇంటికి వెళ్లి స్పర్శ లేని మచ్చలు ఉన్న వారిని గుర్తించటం జరుగుతుందని చెప్పారు. వారిపేర్లు నమోదు చేస్తామన్నారు. కుష్టు వ్యాధి ఉన్నవారు వ్యాధి పట్ల నిర్లక్ష్యం వహిస్తే అంగ వైకల్యం రావచ్చన్నారు. తమ ఆరోగ్య కేంద్రంలో బహుళ ఔషధ చికిత్స ద్వారా పూర్తిగా నిర్మూలించవచ్చునని తెలిపారు. మందులు ఉచితంగా అందజేస్తామన్నారు. స్పర్శ లేని రాగి రంగు మచ్చలు ఉంటే వెంటనే ఆసుపత్రికి వచ్చి వైద్యం పొందాలని తెలిపారు. ఈనెల 12 నుండి 25 వరకు అయిదు సంవత్సరాల పిల్లలకు న్యుమోనియాపై ఆరోగ్య కార్యకర్తలు ప్రతి ఇంటికి తిరిగి సర్వే చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.ఓంకార్ నాద్, సిహెచ్ఒ జాలాది విల్సన్ బాబు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

మండలంలోని జి.కొత్తపల్లి సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు ప్రారంభమైంది. శనివారం మొదటి లారీని పిఎసిఎస్ చైర్ పర్సన్ రేగంటి రాంబాబు రైతులందరితో కలిసి ప్రారంభించారు. ధాన్యం గోడౌన్‌కు చేరిన 24 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని, మద్దతు ధర గతం కంటే ఎక్కువగా నిర్ణయించామని తెలిపారు. దళారులతో మోసపోకుండా రైతులందరూ కూడా ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



ట్రాక్టర్ల డ్రైవర్లకు అవగాహన

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

దమ్ము చక్రాల ట్రాక్టర్ల డ్రైవర్లకు నూజివీడు ప్రాంతంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణవేణి శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి చేలకు దమ్ము చేయడానికి నేరుగా రోడ్డు మీదుగా పొలంలోకి వెళ్లేటప్పుడు రోడ్డు దెబ్బ తినకుండా ఉండటానికి ట్రాక్టర్ల చక్రాలకు ఐరన్ బెల్టులు వాడాలన్నారు. లేదా దమ్ము చక్రాలను ట్రాక్టర్ ట్రక్కులు తరలించాలని డ్రైవర్లకు సూచించారు.

కారు బీభత్సం : తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి - భీమవరం టౌన్

భీమవరం అంబేద్కర్ సెంటర్లో శనివారం ఓ కారు బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో రెండు రిక్షాలు, పలు బైకులు ధ్వంసమయ్యాయి. కారులో ఉన్న వారికి మాత్రం ఎటువంటి గాయాలు కాలేదు. వివరాల్లో కెళితే భీమవరంకు చెందిన నలుగురు స్వాములు ఎపి 39 హెచ్‌కె 115 కారులో అంతర్వేది వెళ్లి తిరిగి వస్తుండగా భీమవరం అంబేద్కర్ సెంటర్‌కు వచ్చేసరికి డ్రైవర్ స్థానంలో ఉన్న స్వామికి నిద్ర రావడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో గాయపడ్డ రిక్షా కార్మికుడిని స్వాములు వెంటనే ప్రయివేటు ఆస్పత్రికి తరలించి వైద్యం చేయిస్తున్నారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. అయితే ఆ సమయంలో ఆ ప్రాంతంలో జనం కూడా లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

పేకాట స్థావరంపై దాడి

రూ.13,630 నగదు స్వాధీనం

నరసాపురం : మండలంలోని తూర్పుతాళ్లు శివారులో శుక్రవారం రాత్రి పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసినట్లు మొగల్తూరు ఎస్ఐ వై.నాగలక్ష్మి తెలిపారు. ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. రూ.13,630 నగదు, 52 పేక ముక్కలు, మూడు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు.

గ్రంథాలయాల్లో పుస్తక ప్రదర్శనలు

ప్రజాశక్తి - మొగల్తూరు

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం రెండవ రోజు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. మొగల్తూరులోని చిరంజీవి శాఖా గ్రంథాలయంలో నేటి సమాజంలో గ్రంథాలయపాత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గ్రంథాలయంలో పుస్తకాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు పిట్టా కరుణాకర్, ఎస్‌కె.ఆలీ పాల్గొన్నారు.

నరసాపురం: ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శన నిర్వహించారు. శాస్త్రవేత్త సుబ్బారావు స్వాగతం పలుకగా డాక్టర్ సాంబమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. పుస్తకాలు కొత్త విషయాలు నేర్పుతాయన్నారు. డాక్టర్ చిన్నమిల్లి శ్రీనివాసరావు పుస్తక పఠన ప్రాముఖ్యతను వివరించారు. భట్టిప్రోలు సత్యనారాయణ, సుధీర్ మోహన్, సూర్యం బాబు, సతీష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

పాలకొల్లు : గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా స్థానిక మారుతి థియేటర్ వద్ద గల శాఖా గ్రంథాలయంలో రెండవ రోజు శనివారం పుస్తక ప్రదర్శన, నాణెముల ప్రదర్శన, సెల్ ఫోన్ వినియోగం - పుస్తక పఠనం.. ప్రభావంపై అవగాహన, విద్యార్థులకు దేశభక్తి గేయాల పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ కన్వీనర్, లైబ్రేరియన్ వర్ధనపు శాంతకుమారి పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమాలకు కమిటీ కార్యదర్శి కెవివి.సత్యనారాయణ, సభ్యులు జి.సీతారాం, వేదాంతం వెంకట్రావు ప్రాతినిధ్యం వహించారు.

తాడేపల్లిగూడెం : సమాజసేవకునిగా, జర్నలిస్టుగా ప్రజల అభిమానాన్ని పొందిన కీర్తిశేషులు యద్దనపూడి సూర్యనారాయణమూర్తి చిరస్మరణీయుడని తాడేపల్లిగూడెం ప్రథమ శ్రేణి గ్రంథాలయాధికారి వి.శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా సీనియర్ జర్నలిస్ట్, కీర్తిశేషులు యద్దనపూడి సూర్యనారాయణమూర్తి 97వ జయంతి సందర్భంగా ప్రముఖ సీనియర్ సిటీ కేబుల్ వీడియో గ్రాఫర్ సీలి రాజు, సీనియర్ జర్నలిస్ట్ కె.శ్రీనివాసులకు పురస్కార సన్మానం చేశారు. ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన గ్రంథాలయాధికారి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కీర్తిశేషులు సూర్యనారాయణమూర్తి సమాజానికి చేసిన సేవలు మరువలేనివని, ఆయన స్ఫూర్తితో మనందరం క్రమశిక్షణతో సమాజ సేవకు పున రంకితం కావాలని అన్నారు. సీనియర్ జర్నలిస్ట్, ఎపియుడబ్ల్యూజె రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీ, కార్యదర్శి గజపతి ప్రసాద్, సీనియర్ విలేకరి యద్దనపూడి సుబ్బారావు మాట్లాడారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు, పాఠకులు, తాడేపల్లిగూడెం జర్నలిస్ట్ సంఘ సభ్యులు, కీర్తిశేషుల



టి.నరసాపురంలో...

సూర్యనారాయణ మూర్తి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పెనుమంట్ర : బాల బాలికలు విద్యార్థి దశలో బుక్ రీడింగ్ అలవాటు గా చేసుకోవాలని మండల తహశీల్దార్ వై.రవికుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రం పెనుమంట్రలో వారోత్సవాలలో భాగంగా శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. జెడ్‌పి స్కూల్ హెచ్ఎం లింగం శారద, ఎంపిటిసి సభ్యురాలు సిహెచ్.మంగాదేవి విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

ఏలూరు అర్బన్ : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం ఏలూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.శేఖర్‌బాబు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఏలూరు త్రీటౌన్ సిఐ వి.కోటేశ్వరరావు, సర్‌సిఆర్ ఆర్ కళాశాల ప్రొఫెసర్ కెబిఎస్.గోపాల్ కలిసి పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని



ముదినేపల్లిలో...

ప్రారంభించారు. అనంతరం పాల్గొన్న కవులకు కార్యదర్శి చిరు సత్కారం చేశారు.

స్థానిక వన్‌టౌన్‌లోని బాలల గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన, పుస్తక పఠన ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మానవత సంస్థ సభ్యులు ఆలపాటి నాగేశ్వరరావు, యోగా గురువు కమ్ముల ఆదినారాయణ పుస్తక ప్రదర్శన ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో గ్రంథాలయ ప్రతిజ్ఞ నిర్వహించారు.

చింతలపూడి : విద్యార్థులు పుస్తకాలు చదవటం అలవాటు చేసుకోవాలని, కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని చింతలపూడి నగర పంచాయతీ కమిషనర్ అంబాటి రాంబాబు అన్నారు. చింతలపూడి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.

భీమడోలు : డ్రగ్స్ రహిత సమాజ స్థాపనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఎక్సైజ్ శాఖ భీమడోలు సిఐ ఎస్.కళ్యాణి కోరారు. భీమడోలు తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రం గ్రంథ పాలకులు కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 58వ గ్రంథాలయ వారోత్సవాలు శనివారం రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ తుమ్మల వెంకట ఉమామహేశ్వరరావు, సామాజిక కార్యకర్త మండే సుధాకర్, గ్రంథ పాలకులు ఆధ్వర్యంలో విద్యార్థులు, అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రంథాలయాల ఆవశ్యకతపై ప్రతిజ్ఞ చేశారు. వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా ఎక్సైజ్ శాఖ భీమడోలు సిఐ పాల్గొన్నారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఉమామహేశ్వరరావు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కాలేజీ విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ఎస్ఐలు శశిధర్, రామస్వామి పాల్గొన్నారు.

పూళ్ల, గుండుగొలను శాఖా గ్రంథాలయాల్లో ఆయా గ్రంథ పాలకులు అమర్నాథ్, బంగారుపాప ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శనివారం రెండో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా పూళ్లలో ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శనను గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ తోట పెదబాబు, గుండుగొలనులో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన ఉపాధ్యాయులు పాశం పాండురంగారావు ప్రారంభించారు.

ద్వారకాతిరుమల : ద్వారకాతిరుమల శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంఇఒ-2 పి.వెంకటరావు ప్రారంభించారు. అనంతరం క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎన్‌సిహెచ్.రామకృష్ణ, ఉపాధ్యాయులు, పాఠకులు పాల్గొన్నారు.

మండవల్లి : గ్రంథాలయాలు ఆధునిక భాండాగారాలు అని రిటైర్డ్ డ్రాయింగ్ మాస్టర్ ఎల్ఎస్.భాస్కరరావు అన్నారు. స్థానిక గ్రంథాలయంలో నిర్వహించిన పుస్తక ప్రదర్శన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ లైబ్రరీన్ వీరబత్తిన విజయకుమారి, గ్రంథాలయ అధికారి ఎస్‌కె.పరివీణ, విజయలక్ష్మి, అరుణ, శ్యామల, పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

టి.నరసాపురం : గ్రంథాలయాలు జ్ఞాన సముపార్జన నిలయాలు అని తహశీల్దార్ టిఎస్.సాయిబాబా తెలిపారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ పాలకులు ఆర్.కిషోర్ ఆధ్వర్యంలో శనివారం భారీ పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ బి.హరిబాబు, విజన్ యుపి స్కూల్ కరెస్పాండెంట్ పురం శ్రీనివాస్, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

ముదినేపల్లి : ముదినేపల్లి, గురజ శాఖ



ద్వారకాతిరుమలలో...

గ్రంథాలయాల్లో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ముదినేపల్లి శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన పుస్తక ప్రదర్శన కార్యక్రమానికి తహశీల్దార్, లతీఫ్ పాషా, ఎంపిడిఒ వై.రామకృష్ణ విచ్చేసి పుస్తక ప్రదర్శన ప్రారంభించారు. అనంతరం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయావరణంలో మొక్కలు నాటారు. జూనియర్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

జంగారెడ్డిగూడెం : ఛత్రపతి శివాజీ త్రిశతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ



ఏలూరులో...

కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ఎన్.ప్రసాద్‌బాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.మధు, వైస్ ప్రిన్సిపల్ బి.శ్రీనివాసరావు, గణిత శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ సిహెచ్.బద్రీనారాయణ పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

ప్రజాశక్తి - గణపవరం

గ్రామాల్లో పరిసరాల శుభ్రత అందరి బాధ్యతని ఉంగుటూరు ఎంఎల్ఎ పత్సమట్ల ధర్మరాజు అన్నారు. శనివారం గణపవరం పంచాయతీ వద్ద నిర్వహించిన స్వర్ణాంధ్రా-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. స్థానికులు రోడ్డు పక్కన చెత్తాచెదారం వేయకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. దీనిపై అధికారులు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నారని, వారికి ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం అధికారులతో, స్థానికులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మూరా అలంకారం, పంచాయతీ కార్యదర్శి డిఎస్.ప్రసాద్, కూటమి నాయకులు పాల్గొన్నారు.



చింతలపూడిలో...

మొగల్తూరు : వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రతపై ప్రతిఒక్కరూ అవగాహన కల్పించుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ మోహనరావు సూచించారు. ప్రతీ నెలా స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడవ శనివారం స్థానిక ప్రతిభా స్కూల్ విద్యార్థులతో సచివాలయం, పంచాయతీ ఉద్యోగులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామ కార్యదర్శి ముచ్చర్ల చిన్నా, సిబ్బంది మహేష్, పులపర్తి జయకృష్ణ, పేరుపాలెం శ్రీనివాస్ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఆర్‌డబ్ల్యూఎస్ డిఇ పి.సోమేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని ఆరుగొలనులో ప్రతి ప్రతినెల మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఇ సోమేశ్వరరావు మాట్లాడారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ రాజా శ్రీనివాస్, ఎంఆర్‌సి ఎం.రవి కిరణ్ పాల్గొన్నారు.

నరసాపురం: ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, తద్వారా సామాజిక వికాసానికి దోహదపడాలని ఆర్‌డిఒ దాసిరాజు అన్నారు. శనివారం ఆయన ఎల్‌బిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. తహశీల్దార్ అయితం సత్యనారాయణ, ఎంఇఒ పి.పుష్పరాజ్యం, ఎంపిడిఒ వికె.వీరభద్రరావు, ఇఒపిఆర్‌డి కె.నాగేంద్రకుమార్ పాల్గొన్నారు.

దెందులూరు : గ్రామాల్లో స్వచ్ఛత, పరిశుభ్రతను సమర్థవంతంగా అమలు చేసినప్పుడే స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమ లక్ష్యం చేకూరుతుందని, గ్రామాల్లో స్వచ్ఛత పరిశుభ్రత అమలుపై సంబంధిత అధికారులు మరింతగా కృషి చేయాలని దెందులూరు ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్ తెలిపారు. శనివారం ఉదయం దెందులూరు మండలంలోని గోపన్నపాలెంలో నిర్వహించిన స్వచ్ఛ దెందులూరు కార్యక్రమంలో ఆయన పాల్గొని స్వయంగా గ్రామాల్లో ఉన్న చెత్తను సేకరిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారు. గ్రామాల్లో బహిరంగ ప్రదేశాల్లో పడేసి ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను చెత్తను స్వయంగా తొలగిస్తూ స్థానిక గ్రామస్తులకు స్వచ్ఛత, పరిశుభ్రత అమలుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



జీలుగుమిల్లిలో...


కొయ్యలగూడెం : మండలంలోని పరింపూడి సచివాలయ పరిధిలో వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత నినాదంతో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సర్పంచి ముప్పిడి విజయకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ కార్యదర్శి గంగిరెడ్ల మేఘలాదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా సచివాలయం నుంచి ఎంపిపి స్కూల్ వరకు పరిశుభ్రతపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు.

ఏలూరు సిటీ : పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యకర వాతావరణానికి అత్యంత కీలకమని ఏలూరు ఎంఎల్ఎ బడేటి చంటి సూచించారు. ఏలూరు 23వ డివిజన్ ఫిరంగులదిబ్బ ప్రాంతంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి ఎంఎల్ఎ బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఉత్తమ సేవలందించిన ముగ్గురు పారిశుధ్య కార్మికులకు ఒక్కొక్కరికి రూ.ఐదు వేల నగదు, మోమెంటో అందించి సత్కరించారు. స్థానిక నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎపి మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఎఎంసి ఛైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, ఇన్‌ఛార్జ్ కమిషనర్ శ్రీనివాస్, కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, కార్పొరేటర్ కలవకొల్లు సాంబ, క్లస్టర్ ఇన్‌ఛార్జి గూడవల్లి శ్రీనివాస్, టిడిపి డివిజన్ ఇన్‌ఛార్జి రెడ్డి రామకృష్ణ, ఎఎంసి వైస్ ఛైర్మన్ నడపనా భాస్కరరావు పాల్గొన్నారు.

చింతలపూడి : పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని చింతలపూడి ఎంఎల్ఎ సొంగా రోషన్‌కుమార్ అన్నారు. చింతలపూడి బాలికోన్నత పాఠశాలలో నగర పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం స్వచ్ఛతా హి సేవా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి : మండలంలోని కామయ్యపాలెం, దర్భగూడెం, పి.అంకంపాలెం గ్రామాల్లో పంచాయతీ సిబ్బందితో పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఇన్‌ఛార్జి డిప్యూటీ ఎంపిడిఒ ఎల్.రవికుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సున్నం ఉషారాణి, బోడిక భోగేశ్వరరావు, ఎంపిటిసి సభ్యులు సురేష్, శ్రీను, పంచాయతీ అభివృద్ధి అధికారులు, ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

టి.నరసాపురం : పరిసరాల పరిశుభ్రతకు ప్రతిఒక్కరూ సహకరించాలని ఎంపిడిఒ జి.మణికుమారి తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛాంంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. స్థానిక మండల



ఏలూరులో....

ప్రజా పరిషత్ కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి.శేఖర్‌బాబు, రఘురామ్, శివ, రవి, తదితరులు పాల్గొన్నారు.

పోలవరం : పోలవరం పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీనివాస్‌బాబు, పోలవరం సొసైటీ అధ్యక్షులు కొనతల ప్రసాద్, పట్టిసీమ సొసైటీ అధ్యక్షులు నునకాని రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

కుక్కునూరు : కుక్కునూరులో వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రతపై పంచాయతీ కార్యదర్శులు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపిడిఒ నాగరాజు, సర్పంచి రావు మీనా, పంచాయతీ కార్యదర్శులు ధర్మ గోవిందు, రమేష్, శ్రీరామచంద్రమూర్తి, వరప్రసాద్, సాయిబాబు పాల్గొన్నారు.

17న కలెక్టరేట్ వద్ద ధర్నా : ఐఎఫ్‌టియు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఖండిస్తూ ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ సోమవారం ఏలూరు జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఐఎఫ్‌టియు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి బద్ద వెంకటరావు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఏలూరు మార్కెట్ యార్డ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలు ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బద్దా వెంకట్రావు, ఏలూరు నగర ప్రధాన కార్యదర్శి యర్ర శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు పెంచుతూ తెచ్చిన జిఒ నెంబర్ 23 రద్దు చేయాలని, కార్మిక హక్కుల హరించే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో పాటు ఆప్కాస్ లో ఉన్న కార్మికులు ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని, అంగన్వాడీ, ఆశ వంటి స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలకు తక్కువ కాకుండా ప్రకటించాలని, ధరలకు అనుకూలంగా డిఎ పాయింట్స్ పెంపుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వాలు ఆలోచన చేయకపోతే భవిష్యత్తు కార్యక్రమాల్ని తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించినారు. ఈ సమస్యల పరిష్కారం కోసం సోమవారం కలెక్టరేట్ వద్ద చేపట్టే ధర్నాకు కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

షష్ఠి ఉత్సవాలు విజయవంతం చేయాలి

ఆర్‌డిఒ అచ్యుత అంబరీష్

ప్రజాశక్తి- ముదినేపల్లి

జిల్లాలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన సింగరాయపాలెం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి కల్యాణ మహోత్సవాలను విజయవంతం చేయాలని ఏలూరు ఆర్‌డిఒ అచ్యుత అంబరీష్ అన్నారు. మండలంలోని సింగరాయపాలెంలో శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 25 నుంచి డిసెంబర్ ఏడో తేదీ వరకు షష్ఠి సందర్భంగా జరిగే ఉత్సవాలపై వివిధ శాఖల అధికారులతో, ఆలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ అచ్యుత అంబరీష్ మాట్లాడుతూ ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించాలని,నాణ్యతలో ఎక్కడ రాజీ పడవద్దని అన్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని, పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

ఉత్సవాలకు మహిళలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలన్నారు. పోలీసులు ట్రాఫిక్‌కు ఎక్కడ అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ఉత్సవాలు జరిగే 13 రోజులు పాటు అధికారులు అంతా సమన్వయంతో పనిచేసి ఉత్సవాలు విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో తహశీల్దారు లతీఫ్ పాషా,రూరల్ సిఐ రవికుమార్, ఎంపిడిఒ వై.రామకృష్ణ, ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారిణి ఆర్.గంగాశ్రీదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక వన సమారాధన

ప్రజాశక్తి -ముదినేపల్లి

కోటప్రోలు కృష్ణ ప్రోత్సాహంతో ముదినేపల్లిలోని శ్రీరామ రైస్‌మిల్లు ఆవరణలో శనివారం కార్తీక్ వన సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమారాధనలో కూటమి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్వామిత్వ సర్వేపై అవగాహన

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

పొంగుటూరు గ్రామ పంచాయతీ పరిధిలోని కన్నాయగూడెంలో స్వామిత్వ సర్వేకు సంబంధించి శనివారం గ్రామ సభ నిర్వహించారు. సర్పంచి పసుపులేటి రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఎంపిడిఒ కె.కిరణ్‌కుమార్, డిప్యూటీ ఎంపిడిఒ సతీష్, పంచాయతీ కార్యదర్శి రుక్సానా, గ్రామ రెవెన్యూ అధికారి రమేష్, సిబ్బంది హాజరై గ్రామస్తులకు అవసరమైన అవగాహనను కల్పించారు. గ్రామసభలో మొత్తం 236 మంది ప్రజలు సంబంధిత అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామిత్వ సర్వేలో ఆరు ఫిర్యాదులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు.